వామ్మో సీఎస్ఈ సీటుకు 18 లక్షలా?

- ఇంజినీరింగ్ కాలేజీల్లో భారీగా ఫీజులు
- టాప్ కాలేజీల్లో సీట్లే దొరకని పరిస్థితి
- బీ-క్యాటగిరీ సీట్లకు పెరిగిన డిమాండ్
- బెంబేలెత్తుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- ఆన్‌లైన్ భర్తీ ఏదీ?
- పట్టించుకోని సర్కార్లు

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): మారిన పరిస్థితులకు అనుగుణంగా కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) కోర్సుకు డిమాండ్ పెరిగింది. అత్యధిక మంది విద్యార్థులు అదే గ్రూప్ తీసుకుంటున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు బీ-క్యాటగిరీ ఫీజులను ఏటికేడు పెంచేస్తున్నాయి. టాప్ కాలేజీల్లో అదే సీఎస్ఈ గ్రూప్ బీ-క్యాటగిరీ సీటుకు రూ.18 లక్షలు పలుకుతున్నది. నిరుడు ఇదే కాలేజీల్లో రూ.14 నుంచి రూ.15 లక్షల వరకు వసూలు చేశారు. ఈ సారి మరింతగా డిమాండ్ పెరగడంతో అడిగినంత ఫీజులు కడతామన్నా కొన్ని టాప్ కాలేజీల్లో సీట్లే దొరకడం లేదు. దీంతో తల్లిదండ్రులకు టెన్షన్ పట్టుకున్నది. ఇంత జరుగుతున్నా సర్కారు పట్టించుకున్న దాఖలాల్లేవు. ఈ వక్రమార్గాలను నియంత్రించడమే లేదు. దీంతో కాలేజీలు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతున్నది. బీ-క్యాటగిరీ సీట్లను ఆన్‌లైన్‌లో భర్తీ చేస్తామని ఉన్నత విద్యామండలి ప్రకటించింది. కన్వీనర్ కోటా ఫీజులకు మూడు రెట్లు పెంచేలా ఓ నివేదికను రూపొందించి, సర్కారుకు సమర్పించింది. దీనిపై సర్కారు ఏదీ తేల్చలేదు. దీంతో ఈ సీట్ల దందా రెట్టింపైంది.

- రాష్ట్రంలో ఒకే ఒక్క కాలేజీ మాత్రమే నిబంధనల ప్రకారం బీ-క్యాటగిరీ సీట్లను భర్తీచేస్తున్నది. ఈ సీట్లకు సైతం కన్వీనర్ కోటా ఫీజులనే వసూలు చేస్తున్నది. మిగతా కాలేజీలన్నీ బహిరంగ మార్కెట్లో విక్రయించేస్తున్నాయి.
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఓ కాలేజీలో సీఎస్ఈ సీటుకు ఫీజు రూ.18 లక్షలట. మళ్లీ ఏటా రూ.లక్ష అదనంగా సమర్పించుకోవాలట. ఇది చాలదంటూ ట్రాన్స్‌పోర్టేషన్ ఫీజు ఇతరత్ర చెల్లించాల్సిందే. మొత్తంగా ఫీజు రూ.25 లక్షలు దాటనున్నది.
- నర్సాపూర్‌లోని ఓ ప్రముఖ కాలేజీలో ఓ విద్యార్థి సీఎస్ఈ సీటు కోసం తల్లిదండ్రులు స్వయంగా వెళ్లి అడిగితే రూ.18 లక్షలు చెప్పారట. తల్లిదండ్రులు రూ.16 లక్షలు, రూ.17 లక్షలు వరకు అడిగినా 'నో' చెప్పారట.
- గ్రేటర్ పరిధిలోని ఓ ప్రముఖ కాలేజీ నేరుగా తల్లిదండ్రులతోనే బేరసారాలకు దిగేది. కానీ ఇప్పుడు ఆ పంథా మార్చింది. ఈసారి మధ్యవర్తుల ద్వారా (కన్సల్టెన్సీ) సీట్ల బేరసారాలను నడుపుతున్నది.
- హైదరాబాద్‌లోని ఓ మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో అడిగినంత ఫీజు చెల్లిస్తామన్నా సీఎస్ఈ సీటు ఇవ్వలేమన్నారట. ఏఐఎంఎల్ కోర్సులో సీటు ఇస్తామని చెప్పారట.

నోటిఫికేషన్ రాక ముందే ఊపందుకున్న అడ్మిషన్లు

రాష్ట్రంలో ఎప్‌సెట్ ఫలితాలు మాత్రమే విడుదలయ్యాయి. కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి ఇంకా నోటిఫికేషనే విడుదల కాలేదు. కానీ యాజమాన్య కోటా సీట్ల విక్రయాలు ఊపందుకున్నాయి. బీటెక్‌లో 30 శాతం సీట్లను బీ-క్యాటగిరీ కింద భర్తీ చేసుకునే అవకాశం ఉన్నది. కన్వీనర్ కోటా సీట్ల భర్తీ తర్వాత ఉన్నత విద్యామండలి బీ-క్యాటగిరీ సీట్ల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేస్తుంది.

నిబంధనలు ఇవీ..

నిబంధనల ప్రకారం కాలేజీలు మూడు భాషల దినపత్రికల్లో నోటిఫికేషన్ జారీచేయాలి. ఆయా నోటిఫికేషన్‌లో బ్రాంచీల వారీగా మేనేజ్‌మెంట్, ఎన్నారై కోటా సీట్లను ప్రకటించాలి. దరఖాస్తు విధానం, రిజిస్ట్రేషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, దరఖాస్తుకు చివరి గడువు వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. యాజమాన్యాలు ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తులన్నింటినీ స్వీకరించాలి. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ (ఎక్‌నాలెడ్జ్) పత్రం కూడా అందించాలి. కోర్సుల వారీగా దరఖాస్తు చేసిన మొత్తం విద్యార్థుల జాబితాను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడంతోపాటు, నోటీస్ బోర్డులోనూ పొందుపరచాలి. ప్రతి కోర్సుకు ఎన్నారై, జేఈఈ మెయిన్, ఎంసెట్ ర్యాంకు, ఇంటర్ మార్కుల పర్సంటేజీ ఆధారంగా ప్రత్యేకంగా మెరిట్ జాబితాలను సిద్ధంచేసి, వెబ్‌సైట్‌లో, నోటీసు బోర్డులో పొందుపరచాలి. మెరిట్ ఆధారంగానే సీట్లను భర్తీచేయాలి.

నామమాత్రపు చర్యలు

బీటెక్ 'బీ' క్యాటగిరీ సీట్ల భర్తీలో రాష్ట్రంలోని అన్ని కాలేజీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి. ఏ కాలేజీ నిబంధనలు పాటించడంలేదన్నది బహిరంగ రహస్యం. అయినా విద్యాశాఖ నామమాత్రపు చర్యలకే పరిమితమవుతున్నది. గతంలో సీట్ల భర్తీలో కాలేజీలు భారీగా ఉల్లంఘనలకు పాల్పడ్డట్టుగా తెలంగాణ ఉన్నత విద్యామండలి గుర్తించింది. ఇష్టారీతిన సీట్లను భర్తీచేసిన 30 కాలేజీలకు మండలి నోటీసులు సైతం ఇచ్చింది. ఆయా కాలేజీలకు షోకాజ్ నోటీసులిచ్చి వివరణ కోరింది. కొన్ని కాలేజీలైతే ఈ నోటీసులకు స్పందించనేలేదు. దీంతో సంబంధిత కాలేజీల సీట్ల ర్యాటిఫికేషన్ (ఆమోదాన్ని) పెండింగ్‌లో పెట్టింది. ఆ తర్వాత యథావిధిగా ఆమోదించింది. కాలేజీలు ఉల్లంఘించడం, అధికారులు నోటీసులివ్వడం ఆ తర్వాత వదిలేయడమనే తంతు ఏటా పునరావృతమవుతూనే ఉన్నది.

6 నుంచి బడిబాట

షెడ్యూల్, మార్గదర్శకాలు విడుదల

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంపునకు ఏటా నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను జూన్ 6 నుంచి 19 వరకు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి ఆదేశించారు. కార్యక్రమ షెడ్యూల్, మార్గదర్శకాలను శనివారం విడుదల చేశారు. జూన్ 6న గ్రామసభ, 7 నుంచి 9 వరకు కరపత్రాలు, బ్రోచర్లతో ఇంటింటి ప్రచారం, 10న పాఠశాలల పరిశుభ్రం, 12న పేరెంట్ టీచర్ మీటింగ్, 13న సామూహిక అక్షరాభ్యాసం, 19న స్పోర్ట్స్ డే నిర్వహించాలని సూచించారు. కార్యక్రమం విజయవంతానికి కలెక్టర్లు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ నెల 31లోగా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఇంటర్ సప్లిమెంటరీ హాల్‌టికెట్లు విడుదల

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష హాల్‌టికెట్లను ఇంటర్‌బోర్డు శనివారం విడుదల చేసింది. పరీక్ష ఫీజు చెల్లించిన 4.12 లక్షల మంది విద్యార్థుల హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. కాలేజీ ప్రిన్సిపాళ్లకు సైతం హాల్‌టికెట్లు పంపించింది. ఈ నెల 22 నుంచి 29 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ఇంటర్‌బోర్డు 892 సెంటర్లు ఏర్పాటు చేసింది.

నేడే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ) : ఐఐటీల్లోని సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఆదివారం జరగనుంది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలోనూ పరీక్షలు నిర్వహిస్తారు. రెండు పేపర్లకు హాజరైతేనే పరీక్షరాసినట్టు లెక్క. జాతీయంగా ఈ పరీక్షకు 2.5లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థులు వీలైనంత త్వరగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

గ్రీస్‌లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, మే 17(నమస్తే తెలంగాణ): గ్రీస్ దేశంలో ప్రొడక్షన్ మెషీన్ ఆపరేటర్‌తోపాటు హెవీఏసీ పైపింగ్, సీవేజ్ మెయింటెనెన్స్ టెక్నీషియన్, ఫైర్ ఫైటింగ్, ప్లంబర్ తదితర ఉద్యోగాల భర్తీకి టామ్‌కామ్ దరఖాస్తులు ఆహ్వానించింది. మెషీన్ ఆపరేటర్ ఉద్యోగాలకు గ్రాడ్యూయేషన్/డిప్లోమాతోపాటు కనీసం రెండేండ్ల అనుభవం ఉండాలి. మిగిలిన ఉద్యోగాలకు 21-45 సంవత్సరాల మధ్య వయసు ఉండి సంబంధిత రంగంలో అనుభవం ఉంటే సరిపోతుంది. రెజ్యూమ్‌ను tomcom.resume@gmail.com చిరునామాకు మెయిల్ చేయాలి.

25న జీపీవో పోస్టులకు రాత పరీక్ష

హైదరాబాద్, మే 17(నమస్తే తెలంగాణ): గ్రామ పాలన అధికారి(జీపీవో) పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వీఆర్వో, వీఆర్ఏలకు ఈ నెల 25న రాత పరీక్ష(స్క్రీనింగ్ టెస్ట్) నిర్వహిస్తున్నట్టు సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ నవీన్‌మిట్టల్ తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. హాల్‌టికెట్లు సీసీఎల్ఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సేవలు అందించేందుకు గ్రామ పాలన అధికారుల పేరుతో 10,954 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జీపీవోలుగా పని చేసే అవకాశాన్ని తొలుత పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలకు కల్పించింది.

5వ తరగతిలో సీట్ల భర్తీ పూర్తి

- ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ వర్షిణి వెల్లడి
- సైనిక్ స్కూల్, ఫైన్ ఆర్ట్స్ ఫలితాలు కూడా విడుదల

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికిగానూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతి సీట్ల భర్తీ పూర్తయింది. టీజీసెట్ కన్వీనర్, ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ వర్షిణి శనివారం ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 23న టీజీసెట్ నిర్వహించగా, మూడు దఫాలుగా సీట్ల భర్తీని చేపట్టినట్టు వివరించారు. మిగిలిన 1,822 సీట్లకు తుది మెరిట్ జాబితాను శనివారం విడుదల చేసినట్టు వెల్లడించారు. అడ్మిషన్ల అనంతరం సీట్లు ఖాళీగా ఉంటే వాటిని 25వ తేదీ తర్వాత భర్తీ చేస్తామని తెలిపారు. ఇంటర్‌లో అడ్మిషన్‌కు అర్హత పొందిన విద్యార్థుల జాబితాను 23వ తేదీలోగా వెల్లడిస్తామని వివరించారు. ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలోని కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ సైనిక పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను 1:10 చొప్పున ఫిజికల్, మెడికల్ టెస్ట్‌లకు ఎంపిక చేయగా, మొత్తం 80 సీట్లకు 102 మంది విద్యార్థులు అర్హత సాధించారు. మల్కాజ్‌గిరి జిల్లా ఏదులాబాద్‌లోని ఫైన్ ఆర్ట్స్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు అర్హత సాధించిన 85 మంది విద్యార్థుల జాబితాను కూడా సొసైటీ ప్రకటించింది.

సైనిక్ స్కూళ్లపై నిర్లక్ష్యం..

తెలంగాణకు శాపం

- స్కూళ్ల ఏర్పాటుపై రాష్ట్రానిది, కేంద్రానికి చెరోదారి
- కొరవడిన సమన్వయం.. ఫలితంగా విద్యార్థులకు నష్టం
- నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న బీజేపీ ఎంపీలు
- ఏపీ స్కూళ్లలో హోంస్టేట్ హోదా పునరుద్ధరణకు డిమాండ్

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ) : సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో 96 శాతం మార్కులు సాధించినా తెలంగాణ విద్యార్థులకు సీట్లు దక్కని పరిస్థితి. ప్రతిభ ఉన్నా సీట్లు పొందలేని దుస్థితి. కానీ, ఇతర రాష్ట్రాలకు చెందినవారు 85-90 శాతం మార్కులొచ్చినా సీటు దక్కించుంటారు. దీనికి కారణం తెలంగాణలో సైనిక్ స్కూళ్లు లేకపోవడమే. పైగా కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూళ్లలో తెలంగాణకు హోంస్టేట్ హోదాను రద్దుచేయడం. మన విద్యార్థులకు ఇంత అన్యాయం జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండగా, ఇది మన విద్యార్థులకు శాపంగా మారింది.

రాష్ట్రానిది ఓ తీరు.. కేంద్రానిది మరో తీరు

గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో వరంగల్ జిల్లా ధర్మసాగర్‌కు సైనిక్ స్కూల్ మంజూరైంది. స్థల సేకరణ కూడా పూర్తయ్యింది. అయితే, కేంద్రం సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేయలేదు. అంతలోనే రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ సర్కారు సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది. స్థలాన్ని కూడా సమకూరుస్తామని కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. ఇదిలా ఉండగా ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల, హుస్నాబాద్‌లో సైనిక్ స్కూళ్లు ఏర్పాటుచేయాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. స్కూళ్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని రాజకీయం, రాద్ధాంతం చేయరాదంటూ రాష్ట్ర ప్రభుత్వానికి చురకలంటించారు. ఇలా రాష్ట్రం ఒకలా.. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి మరోలా వ్యవహరించడం గమనార్హం.

మెరిట్ ఉన్నా సీట్లపై ఆశలు గల్లంతు

ఒక వైపు ఏపీలోని కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూళ్లలో తెలంగాణ విద్యార్థులకు హోంస్టేట్ హోదాను రద్దుచేశారు. మరోవైపు తెలంగాణకు కొత్త సైనిక్ స్కూళ్లను మంజూరుచేయలేదు. దీంతో తెలంగాణ విద్యార్థులు సైనిక్ స్కూళ్లల్లో ప్రవేశాలపై ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి. హోంస్టేట్ హోదా రద్దుతో తెలంగాణ విద్యార్థులు 67 శాతం సీట్లు కోల్పోయారు. ఆలిండియా కోటాలో 33 శాతం సీట్లకు మన విద్యార్థులు పోటీపడాల్సిన పరిస్థితి. అంటే మెరిట్ ఉన్నా, మంచి మార్కులొచ్చినా సీట్లపై ఆశలు వదులుకోవాల్సిందే. ఇంత నష్టం జరుగుతున్నా మన ఎంపీలు, కేంద్ర మంత్రులు పట్టించుకోవడంలేదు.

మూడు స్కూళ్లు మంజూరుచేయాలి

తెలంగాణకు కనీసం మూడు స్కూళ్లు మంజూరు చేయాలి. సైనిక్ స్కూళ్లు ఏర్పాటయ్యే వరకు కోరుకొండ, కలికిరి స్కూళ్లల్లో తెలంగాణకు గల హోంస్టేట్ హోదాను పునరుద్ధరించాలి. ఇప్పటికే పరీక్షరాసిన వారికి స్థానిక కోటాలో ఏపీ స్కూళ్లలో అడ్మిషన్లు కల్పించాలి. – కల్యాణి, క్రాంతి కేన్ ఫౌండేషన్

ప్రీప్రైమరీ టీచర్ల కోసం ప్రత్యేక కోర్సు

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వెల్లడి

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ) : నర్సరీ.. ఎల్‌కేజీ.. యూకేజీ. ప్రతి చిన్నారి ఈ తరగతులు చదవాల్సిందే. అయితే ఈ కోర్సులను బోధించేందుకు శిక్షణపొందిన టీచర్లు అందుబాటులో ఉండటం లేదు. ఇలాంటి వారి కోసం తాజాగా నేషనల్ స్కిల్ డెవలప్‌మెంటల్ కౌన్సిల్ ఓ కొత్త కోర్సును అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రీ ప్రైమరీ టీచర్ల శిక్షణ కోసమే ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ ఆన్‌లైన్ కోర్సును అందుబాటులోకి తీసుకొచ్చింది. 30 గంటల వ్యవధి గల ఆన్‌లైన్ కోర్సును నిర్వహిస్తున్నది. నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ లెవల్-4 కోర్సును పూర్తి చేయవచ్చని ప్రైవేట్ స్కూల్స్ అండ్ చిల్డ్రన్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎస్ఏసీడబ్ల్యూఏ) జాతీయ అధ్యక్షుడు షామిల్ అహ్మద్ వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ కోర్సు ప్రత్యేకతలను వివరించారు. ఈ కోర్సు పూర్తిచేయడం ద్వారా 16 క్రెడిట్లు సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, కోశాధికారి కే శ్రీకాంత్‌రెడ్డి, సీ రామచంద్రారెడ్డి, కందాల పాపిరెడ్డి, అనంతరెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

SUPER HIT.. నేడే చూడండి

SVC CINEMAS శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 6.00PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 4.00PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | లులు మాల్ - కూకట్‌పల్లి | ఐనాక్స్ - బంజారాహిల్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | CCPL- మల్కాజ్‌గిరి | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రిన్సెస్ ప్లేమ్ - గచ్చిబౌలి | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ఎం.పి.మాల్ - కాచిగూడ
PVR ఇనిఆల్టిమాల్ - మాదాపూర్ | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ
PVR నెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | సుధ - శాలిబండ | అశోక ఎ/సి- వైజంక్షన్
PVR గలేరియా - పంజాగుట్ట | PVR PRISM మాల్ -గచ్చిబౌలి | టివిఎన్‌ఆర్ - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
వెంకటరామ- వరంగల్, సత్యలక్ష్మి- అచ్చంపేట, తిరుమల-ములుగు, శ్రీనివాస-ఆమన్‌గల్, వెంకటేశ్వర- తిరుమలగిరి, సత్యనారాయణ-చెంగూర్, మోహన్‌రంగ-పనర, శ్రీరమణ-నాగర్‌కర్నూల్, వసుంధర-భువనగిరి, ఆనంద్-భూపాలపల్లి, రామకృష్ణ-యెల్లారెడ్డిపేట్, రాఘవేంద్ర-జడ్చర్ల
PRK FILMS 8919077130

KILLER HIT... నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.30,10.15PM | PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 11.00,5.25PM | మోవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.30,8.00PM
ఏషియన్ సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.30,4.30,7.15,10.25 | PVR పివిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 5.05,7.45PM | ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.45PM
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.30,1.30,7.15,10.25 | PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 2.30,11.05PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM
ఏషియన్‌రాఖీక - కాప్రా 1.30,7.20,10.30PM | PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 11.10,2.05PM | సత్యనెక్లెస్ మాల్ - కూడిగూడ 1.50PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.25,1.35,7.25PM | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.25PM | అశోక ఎ/సి- వైజంక్షన్ 5.10PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.15,9.30PM | PVR PRISM మాల్ -గచ్చిబౌలి 11.50,4.35PM | ఎఎఎ ఎ/సి- అమీర్‌పేట్ 10.30,4.35,10.15PM
సినిమార్క్- ఆర్.సి.పురం 10.30,4.30,7.15,10.25 | లులు మాల్ - కూకట్‌పల్లి 1.45PM | మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.10.2.40
ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.50PM | CCPL- మల్కాజ్‌గిరి 12.35PM | మిరజ్ - ఐడిపిఎల్ 11.05.2.40
PVR సెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట 12.00,7.30PM | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.30PM | మిరజ్ - చందానగర్ 11.05.5.10
PVR ఇనిఆల్టిమాల్ ఎ/సి - మాదాపూర్ 12.00,4.55PM | మంత్రామాల్- అత్తాపూర్ 4.20PM | అపర్ణ - నల్లగండ్ల 2.10,4.400
PVR నెక్లెస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 11.35,4.45PM | సుధ - శాలిబండ 1.05PM | ఎఎంబి - గచ్చిబౌలి 1.15,7.45PM
టివిఎన్ - కొంపల్లి 11.05PM | లక్ష్మీకళ- మూసాపేట్ 11.30,6.30PM
మోవీటైమ్ ప్లై మాల్ - సనత్‌నగర్ 12.00,8.00PM | మోలాలి 2.00,7.15PM
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | జీపీఎల్ - కూకట్‌పల్లి 1.30,4.30PM
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.30,9.30PM | శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | ఐలయంక్షీ - ఎల్‌బినగర్ 11.15,4.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00 | జెపి ఎ/సి - చందానగర్ 10.25,4.35,10.25PM
తాట్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
పివిఆర్‌యస్2 ఎ/సి - వరంగల్ | వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్ | లలిత ఎ/సి - నిజామాబాద్
ఏషియన్‌శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి | మహేశ్వరి ఎ/సి - జహీరాబాద్
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం | బిహెచ్ఆర్ ఎ/సి - కోదాడ | శాంతి 70 ఎ/సి - మధిర
ముక్తశ్రీనివాస - కరీంనగర్ | PVRజెఆర్ ఎ/సి - ఆర్మూర్ | సాయిబాలాజీ - సత్తుపల్లి
ఏషియన్ ఫ్యూరర్లైడ్ - కరీంనగర్ | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | అశోక ఎ/సి - కల్వకుర్తి
ఎబిఆర్ ఎ/సి - కరీంనగర్ | ఏషియన్ గీతా ఎ/సి - నిజామాబాద్ | సూర్యకాంతిదిర్ - నెక్కొండ
ముక్తశ్రీనివాస - కరీంనగర్ | PVR వేణు ఎ/సి - నిజామాబాద్ | వసుంధర ఎ/సి - భువనగిరి
SVC గోల్డ్ 70 ఎ/సి - మంచిర్యాల | వెంకటేశ్వర ఎ/సి - జడ్చర్ల | సాయిదత్త 35 ఎ/సి - మెదక్
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి | సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్ | మహసంద ఎ/సి - లక్ష్మీపేట్
SVC ముత్యాలక్ష్మి 70 ఎ/సి - గద్వాల | కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల | మురాజ్ ఎ/సి - రాయచూర్
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ | శాంతిమహల్ ఎ/సి - తాండూర్ | GLOBAL CINEMAS RELEASE

BLOCKBUSTER నేడే చూడండి

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR PRISM మాల్ - గచ్చిబౌలి | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | INOX సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ | AMB ఎఎంబి ఎ/సి - అమీర్‌పేట్ | ఐబిజయంక్షీ - ఎల్‌బినగర్
PVR ఇనిఆల్టిమాల్ - మాదాపూర్ | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR నెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి | Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మీపరసింహా - మియాపూర్ | SHAH షా కాంప్లెక్స్ - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | టివోలి - సికింద్రాబాద్ | సినిమార్క్ - ఆర్.సి.పురం | MOVIETIME ప్లై మాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | Cinépolis సుధ - శాలిబండ | మిరజ్ సినిమాస్ - చందానగర్ | ఎఎంఆర్ - మౌలాలి | సినిమాప్లానెట్ ఎ/సి - కొంపల్లి | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ - మూసారంబాగ్ | Cinépolis టివిఎన్‌ఆర్ ఎ/సి - కొంపల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | జెపి ఎ/సి - చందానగర్
PVR ప్రిన్సెస్ ప్లేమ్ - గచ్చిబౌలి | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | లక్ష్మీపరసింహా - మియాపూర్ | టివోలి - సికింద్రాబాద్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | INOX సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎఎంఆ